# కామ్రేడ్ సూరబాక నాగన్నకు విప్లవ జోహార్లు.

## –జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.




బయ్యారం,ఎన్ 45 న్యూస్,బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు.1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరిదాకా ఆ జండాతోనే కొనసాగారు.నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు.నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు.పోలీసు నిర్బంధం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృడంగా నిలబడ్డారు.నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు.ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు.నాగన్న మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని,తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు.నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వరరావు, భూక్యా రాము,వాసం బుచ్చిరాములు,గట్ల లక్ష్మయ్య,మాడె రంగయ్య,గుగులోత్ ధర్మా,జిన్నారపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందుపరిషత్ ,భజరంగ్ధల్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయ శోభయాత్ర



ఇల్లందు ఎన్ 45 న్యూస్ విశ్వహిందుపరిషత్,భజరంగ్ధల్ఆధ్వర్యంలో నిర్వహించిన వీరహనుమాన్ విజయ శోభయాత్ర (బైక్ ర్యాలీ)అత్యంత వైభోపేతంగా సువార్చాల ఆంజనేయ దేవాలయం నుండి ప్రారంభమై కరెంటు ఆఫీస్ కొందండ రామాలయం వరకు చేరుకోని అక్కడనుండి మరలా ఆమ్ బజార్ శ్రీ లక్ష్మీగణపతి శివాలయం వరకు బైక్ ర్యాలీ దిగ్విజయంగా జరిగినది. ఈ విజయ యాత్రను ఉద్దేశించి రాములోనియా , అజయ్ పాసి ,కీర్తి ప్రసాద్గారు,డీకే. శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ ధర్మం గురించి భోధించి ఈ విజయ యాత్ర గురించి తెలిపిన వివరం హనుమంతుడు లంకానగరం చేరుకొని సీతామత జాడ తెలిసికొని లంకాదహనం చేసి విజయం తో శ్రీరాముడివద్దకు తిరిగి వచ్చిన రోజు అని మరియు ప్రతి వక్క హిందువు హిందూధర్మ% కోసం ఐక్యతను తెలియచేయ్యాలని, ప్రతి హిందువు ఏవైనా హిందూసంఘాలలో చేరాలని సూచించారు. ఈశోభాయా త్రలో ఖమ్మం విభాగ్ భజరంగ్ దళ్ రాములోని పూజారి, విశ్వహిందుపరిషత్ ఇల్లందు ఆధ్యక్షులు వేముల రాజేశ్వరావు , విశ్వ హిందుపరిశత్ జిల్లా సహా కార్యదర్శి కీర్తిప్రసాద్ , జిల్లా భజరంగ్ధల్ బలోపాసన అజాపాసి విశ్వహిందుపరిషత్ ఎల్లందు ప్రక%శీ%డ కార్యదర్శి జానకిరామ్ , విశ్వహిందుపరిషత్ ఎల్లందు ప్రకండ ఉపాధ్యక్షులు ఎల్ఐసి ఉపేందరనాథ్ గుప్తా ు, విశ్వహిందుపరిషత్ ఉపాధక్షులు డీకే శ్రీనివాస్ , ఎల్లందు పట్టణ భజరంగ్ధల్ ప్రముఖ్ శివమ్ ఠాకూర్ ,రాజత్ ,గాయత్రిపరివార్ డాక్టర్ కండెల్వాల్ , ఆర్ఎస్ఎస్ పురోహిత్ , బృష్ణ ,( కండెల్వాల్ ,శివకుమార్ , ధీరజ్ , విశ్వహిందుపరిషత్ కార్యకర్తలు సంతోష్, పవన్, నరసింహారెడ్డి, సాయి, పందు, గోపిక్రిష్ణ,పున్య నాయక్ , చింటూ, వినోదకుమార్, రాతనలాల్ లోనియా, భాగ్యనగర్ రవి, డీకే వీర సాత్విక్,మద్ది సతీష్, రమేష్ 21,నరసింహ, కొంగల ఓంప్రకాష్ , అనేకమంది హిందూ బంధువులు పాల్గొన్నారు .



# డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



ఇల్లందు ఎన్ 45 న్యూస్ - జియం కార్యాలయం లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశం లో సింగరేణి ఇల్లందు ఏరియా లో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏరియా జిఎం వి.కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఇల్లందు ఏరియా లో ఏప్రిల్-14 న డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా జెకె కాలనీ బస్ స్టాప్ ఎదురుగా ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 09.30ని.ల నుండి జయంతి వేడుడుకలు నిర్వహిస్తున్నామని, అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఉద్యోగులకు, విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. కావున ఉద్యోగులందరూ పాల్గొనాలని అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణ కమిటీ సమావేశంలో నిర్ణయి%శీ%చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహారాజు,డిజిఎం పర్సనల్ జీవి. మోహనరావు, డీ జీఎం వర్క్ షాప్ నాగరాజు నాయక్, డి వై ఎస్.ఇ(సివిల్) వెంకటేశం, ఎస్సీ లైజనింగ్ అధికారి కే.శ్రీనివాసరావు, ఎస్టి లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం,ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ కమిటి సభ్యులు వి కిషన్, బి.రామారావు, బి.శ్రీనివాస్, ఎల్. ఈర్య, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.